“నిశ్చయంగా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కాలకృత్యాలు తీర్చుకున్న తరువాత ‘ఇస్తింజా’ చేయడానికి (శుభ్రపరుచుకోవడానికి) పేడ లేదా ఎముకను ఉపయోగించడాన్ని నిషేధించినారు

అబూ హురైరహ్ రదియల్లాహు అన్హు ఉల్లేఖన: “నిశ్చయంగా ప్రవక్త సల్లల్లాహు అలైహి
వసల్లం కాలకృత్యాలు తీర్చుకున్న తరువాత ‘ఇస్తింజా’ చేయడానికి (శుభ్రపరుచుకోవడానికి) పేడ లేదా ఎముకను ఉపయోగించడాన్ని నిషేధించినారు. ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు: “ఈ రెండూ శుద్ధపరచవు.” [ప్రామాణికమైన హదీథు] [దారు ఖుత్నీ నమోదు చేసినారు:]

మూత్ర విసర్జన లేదా మల విసర్జన ద్వారా ఉపశమనం పొందిన తరువాత ఎవరైనా శుభ్రపరుచు కోవడానికి జంతువు ఎముకను, పేడను లేదా పిడకను ఉపయోగించడాన్ని ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం నిషేధించారు. ఆయన సల్లల్లాహు అలైహి వ సల్లం ఇలా అన్నారు: “అవి అశుద్ధతను దూరం చేయవు అలాగే అవి ఎవరినీ అశుద్ధత నుండి పరిశుద్ధ పరచవు కూడా.”

http://www.sunnah.global/hadeeth/te/show/10045